అవతరణ దినోత్సవాన్ని వైభవంగా నిర్వ హిలచాలి

● కలెక్టర్ బదావత్ సంతోష్

నాగర్‌కర్నూల్, మే 29: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్లు పకడ్బీం దీగా చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. జూన్ 2న జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో జరగబోయే రాష్ట్ర ఆవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై గురువారం కలెక్ట రేట్‌లో అదనపు కలెక్టర్లు దేవసహాయం, అమ రేందర్, సంబంధిత అధికారులతో కలిసి సమీక్ష నిర్వ హిలచారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 2న జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో జరిగే రాష్ట్ర అవత రణ దినం వేడుకల సందర్భంగా చేప ట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలకు ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా అట్టహాసంగా వేడు కలు జరి గేలా ఆయా శాఖల సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వివిధ వర్గాల వారికోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబిం బిచేలా సమగ్ర వివరాలతో జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాసం, కల్యాణ లక్ష్మి, షాదీముబారక్, ఓవర్సీస్ స్కాలర్షిప్ స్కీం, మహాలక్ష్మి పథకం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, సన్న బియ్యం పంపిణీ, కొత్త రేషన్‌కార్డుల జారీ, వ్యవసాయం, వైద్య ఆరోగ్యం తదితర శక టాలను ప్రదర్శించాలని సూచించారు. వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణా భివృద్ధి, పశుసంవర్ధక, విద్య, వైద్యం, స్త్రీ శిశు సంక్షేమం, ఇరి గేషన్ తదితర శాఖల పని తీరును చాటేలా స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. వేడుకల సందర్భంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడ కుండా చర్యలు తీసు కోవాలని ట్రాన్స్‌కో అధికారులను ఆదే శించారు. వేదికను అత్యంత సుందరంగా అలంకరణ చేయాలని హార్టికల్చర్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వ హించేందుకు శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని ఆదేశించారు.

భూసేకరణ ప్రక్రియలో జాప్యం తగదు

ప్రాజెక్టులకు భూసేకరణ విషయంలో జాప్యం జరిగితే కఠిన చర్యలు ఉంటాయని, జూన్ 6వ తేదీలోగా భూసేకరణ పూర్తి కావాలని, అలసత్వం వహిస్తున్న అధికారులపై కలెక్టర్ సంతోష్ అసహనం వ్యక్తం చేశారు. పాలమూరు-రంగారెడ్డి, మార్కెం డేయ, కల్వకుర్తి ఎత్తిపోతల ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించి మిగిలిపోయిన భూసేకరణ పనులు అత్యంత వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. గురువారం కలెక్ట రేట్‌లో అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహిం చారు. సాగునీటి ప్రాజెక్టు పనులపై ఎప్పటికప్పుడు సీఎం సమీక్షిస్తున్నారని, అందుకు అనుగుణంగానే రెవెన్యూ, నీటి పారుదల శాఖల అధికారులు కూడా నిబద్ధతతో పనిచేసి జిల్లాలోని మూడు ప్రాజెక్టుల నిర్మాణాలకు ఎలాంటి అడ్డం కులు లేకుండా తమ పరిధిలో ఉన్న పనులను నిర్ణీత గడు వు లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. సేకరించిన భూముల యజమానులకు వెంటనే చెక్కులను అందజేయాలన్నారు. నీటి పారుదలశాఖ నుంచి వచ్చిన ప్రతిపాదనలను రెండు రోజుల్లోనే భూసేకరణకు సర్వే పూర్తి చేయాలని సర్వే ల్యాండ్ అధికారిని ఆదేశించారు. సర్వే చేసేందుకు సర్వే ల్యాండ్, ఇరి గేషన్, రెవెన్యూ అధికారులు సమన్వయంతో వెళ్లి పూర్తి చేయాలని ఆదేశించారు.

మార్కెండేయ ఎత్తి పోతల పథకం కింద గంగారం, శాయి న్‌పల్లి గ్రామాల్లో వెంటనే సర్వేలు పూర్తి చేయాలని ఆదేశిం చారు. కల్వకుర్తి ఎత్తి పోతల పథకంలో భాగంగా ప్యాకేజీ 28, ప్యాకేజీ 29, ప్యాకేజీ 30లో భూసేకరణ చేయాల్సిన తాడూరు, తెలకపల్లి, కల్వకుర్తి, వంగూరు, వెల్దండ, అచ్చం పేట మండలాల్లోని ఆయా గ్రామాల వారీగా చివరి దశలో ఉన్న సేకరించాల్సిన భూముల వివరాలు ప్రస్తుత స్థాయిలను కలెక్టర్ సమీక్షించి, జూన్ 6వ తేదీలోగా అధికారులకు అవార్డు ప్రక్రియలను పూర్తి చేయాలని స్పెషల్ డిప్యూటీ కలె క్టర్‌కు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఆయా మండలాల్లో చేయాల్సిన భూసేకరణపై కూలంక షంగా చర్చించారు. భూసే కరణకు అవసరమైన సర్వే పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పూర్తి చేయాలని తల పెట్టిన జిల్లాలో ఇరి గేషన్‌కు సంబంధించి భూసేకరణ సకాలంలో పూర్తి చేసి ఆయకట్టు పెంచేందుకు చర్యలు తీసు కోవడంలో ఏ ఒక్క అధికారి నిర్లక్ష్యం ప్రదర్శించినా అందుకు పూర్తి బాధ్యత ఏస్థాయి అధికారి నైనా చర్యలు తీసుకుంటామని కలె క్టర్ హెచ్చరించారు. సమా వేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అరుణ, నీటి పారుదలశా ఖాధికారులు సత్యనారాయణ రెడ్డి, పార్థసారథి, మురళి, జిల్లా సర్వే ల్యాండ్ అధికారి నాగేందర్, ఆర్డీవోలు మాధవి, సురేశ్, భూసేకరణ విభాగం కలెక్టరేట్ సూపరిం టెం డెంట్ నారాయణ, తాసీల్దార్లు, రెవెన్యూ, నీటి పారుదల శాఖాధికారులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

జూన్ 6 నుంచి బడిబాట కార్యక్రమం

జూన్ 6 నుంచి 19వ తేదీ వరకు బడి బాట కార్యక్రమం ద్వారా విద్యాశాఖపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, బడి బాటను విజ యవంతం చేయాలని కలెక్టర్ సంతోష్ విద్యాధికారులను ఆదేశించారు. వందశాతం నమోదు ప్రక్రియను చేప ట్టాలని, క్షేత్రస్థాయిలో ఆకస్మిక తని ఖీలు చేపడతానని, కలెక్టర్ పేర్కొ న్నారు. బడిబయటి పిల్లలను గుర్తించి పాఠశాలల్లో చేర్పించా లన్నారు. గురువారం కలెక్ట రేట్‌లో విద్యాధికారులతో సమీక్ష నిర్వ హిలచారు. పిల్లలందరూ బడిలో ఉండాలని, చిన్నారుల బంగారు భవిష్యత్‌కు బాటలు వేయాలన్నారు. ప్రభుత్వ పాఠ శాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలు, పథకాల గురించి తల్లిదం డ్రులు, ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, స్వయం సహాయక బృందాలు కలిసి ఇంటిం టికి తిరిగి విద్య ప్రాము ఖ్యతను వివరించాలన్నారు. బడిమా నేసిన పిల్లలను పాఠశా లల్లో చేర్పిం చడానికి ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పాఠ్య పుస్తకాల కొరత లేకుండా చర్యలు తీసు కోవాలని ఆదేశిం చారు. జూన్ 8వ తేదీలోగా ఏకరూప దుస్తులు పాఠశాలలకు చేరవేయాలని డీఆర్డీఏ ఓబులేశ్‌ను ఆదేశించారు. విద్యార్థు లకు నోటు పుస్తకాలు తక్కువగా పంపిణీ చేసినట్లు గతంలో తాను పాఠశాలలు సందర్శించిన సమయంలో తన దృష్టికి వచ్చిందని, అలాంటి సంఘటనలు చోటు చేసుకుంటే చర్యలు తప్పవన్నారు. బడి బాటలో మంచిగా పనిచేసే ఉపా ధ్యా యులకు ప్రశంసలు అందజేస్తామని, పనిచేయని వారిపై క్రమ శిక్షణ చర్యలు ఉంటాయని కలెక్టర్ హెచ్చరించారు.

పంట మార్పిడి విధానాన్ని అవలంభించాలి

● రైతుల అవగాహన సదస్సులో శాస్త్రవేత్త త్రివేణి

జేడిపల్లిల్లో రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త త్రివేణి

కల్వకుర్తి రూరల్, మే 29: గ్రామీణ రైతులు పంటల సాగులో ఒకే రక మైన పంటలు సాగు చేయకుండా పంటల మార్పిడి విధానాన్ని అవలంబిం చడంతో నేలలు సారవంతంగా ఉండి దిగుబడి అధికంగా పొందే వీలుందని ప్రొఫెసర్ జయ శంకర్ వ్యవసాయ యూనివర్సిటీ శాస్త్రవేత్త డాక్టర్ త్రివేణి బృందం రైతులకు సూచించారు. గురువారం కల్వకుర్తి మండలం జేడిపల్లిలోని రైతువేదికల వద్ద ఏవో సురేశ్ ఆధ్వర్యంలో రైతులకు పంటల సాగుపైన అవగా హన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి వారు హాజరై రైతులకు సీజనల్ పంటల సాగు పైన అవగాహన కల్పించారు. రైతులు సాగులో యూరియా విని యోగాన్ని తగ్గించి సేంద్రియ ఎరువులను వినియో గిం చడంతో తక్కువ ఖర్చులు అధిక దిగు బడి పొందుతామన్నారు. దుక్కులు దున్నాక పంటల సాగులో వేప కషా యాన్ని విత్తనాలు నాటకముందే పిచికారీ చేయడంతో నేలలోని బ్యాక్టీరియా అంత రించిపో తాయని తద్వారా పంటల దిగు బడి బాగుంటుందన్నారు. జీలుగు, జనుము వంటి పంటలను సాగు చేస్తే నేలలు మరింత సారవంతంగా మారుతా యని వివరించారు. రైతులు నీటి వనరు లను కాపాడుకుంటూ నేల సస్యరక్షణ పద్ధతులు పాటించాలన్నారు. సేంద్రియ ఎరు వుల స్థానంలో యూరియా, ఇతర ఎరు వులు అధికంగా విని యోగించడంతో కలిగే నష్టాలను వివరించారు. పంటల సాగులో క్రిమిసంహారక మందులను తగ్గించి వీలైనంత వరకు సేంద్రియ విధా నాన్ని పాటించాలన్నారు. ఫర్టి లైజర్ దుకా ణాల్లో విత్తనాలు, ఎరువులు కొను గోలు చేసినప్పుడు తప్పనిసరిగా బిల్లులను తీసు కోవాలన్నారు. పంటలను సాగు చేసే ముందు నేల పరీక్షలు చేయించుకోవడం ద్వారా నేల సస్య రక్షణ పద్ధతులను పాటిస్తూ అధిక దిగుబడి సాధించే వీలుం టుందని వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ స్వరూపరాణి, ఏఈవోలు కీర్తి, రైతులు తదితరులు ఉన్నారు.

గురుకులాలను మూసివేసేందుకు కుట్ర

మాట్లాడుతున్న బీఆర్ఎస్ విద్యార్థి విభాగం జిల్లా నాయకుడు శేఖర్

కొల్లా పూర్ రూరల్, మే 29 : ఇంటిగ్రే టెడ్ గురుకుల పేరుతో గురుకులాలను మూసివేసేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తు న్నదని బీఆర్ఎస్ విద్యార్థి విభాగం జిల్లా నాయకుడు శేఖర్ విమర్శించారు. ఈ సందర్భంగా కొల్లాపూర్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో మాట్లాడారు. కొడం గల్, మదిరలో రూ.200కోట్లతో ఇంటిగ్రే టెడ్ గురుకులాలకు శంకుస్థాపన చేశా రని, ఇంత వరకు పనులు ప్రారంభిం చలే దని మండిపడ్డారు. రూ.4వేల కోట్లతో ఎలా యంగ్ ఇండియా పాఠశాలలు అభి వృద్ధి చేస్తారో సీఎం, డిప్యూటీ సీఎం ప్రజ లకు చెప్పాలని డిమాండ్ చేశారు. సీఎం విద్యార్థులతో కూడా రాజ కీయాలు మాట్లాడడం సిగ్గుచేటని, కేసీఆర్‌పై ఉన్న కోసంపై గురుకులాలను నిర్వీర్యం చేసేం దుకు కుట్రచేస్తున్నారని ఆరో పించారు. డబ్బులు లేవని ఉద్యోగులను బ్లాక్ మెయిల్ చేస్తున్నారని, వారికి వచ్చే బెని ఫిట్స్ ఇవ్వకుండా అందాల పోటీలు నిర్వ హిస్తున్నారని విమర్శించారు. గ్రూప్-1లో అవకతవకలు జరిగితే అభ్యర్థులు కోర్టును ఆశ్రయించారని, ఈ విషయాన్ని కూడా రాజకీయం చేస్తూ బీఆర్ఎస్‌పై నెట్టడం సరికాదన్నారు. గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలల్లో రూ.18వేల ఉపా ధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే అసెం బ్లీని ముట్టడిస్తామన్నారు.

బడుల బలోపేతానికి బడిబాట ప్రచార జాత

బడిబాట కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి

తాడూరు, మే 29: ప్రభుత్వ పాఠశా లల బలో పేతానికి పాఠశాలల్లో విద్యా ర్థుల నమోదు పెంచుటకు తల్లిదండ్రుల్లో విశ్వాసాన్ని పెంచడానికి టీఎ స్‌యూ టీ ఎఫ్ బడిబాట ప్రచార జాత కార్యక్రమం నిర్వ హిస్తున్నట్లు తాడూరు మండల విద్యాధికారి శ్రీనివా స్‌రెడ్డి అన్నారు. తాడూరు మండలంలో గురువారం టీఎ స్‌యూ టీఎఫ్ ప్రచార జాత బడి బాట కార్యక్రమం నిర్వ హిలచారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలో పేతానికి టీయూ టీఎఫ్ చేస్తున్న కృషి అభినంద నీ యమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అను భవజ్ఞులైన ఉపా ధ్యా యులు ఉన్నా రని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల పెంపునకు నైతిక విలువలతో కూడిన సమాజ నిర్మాణం కోసం ప్రభుత్వ పాఠ శాలలు అవసరమన్నారు. ప్రభుత్వ పాఠ శాలలను కాపాడాల్సిన బాధ్యత తల్లిదం డ్రులు, విద్యావం తులు, మేధా వులు, సామాజిక కార్యకర్తలు, రాజ కీయ నాయకులపై ఉందని అన్నారు. కార్యక్ర మంలో నాగర్‌కర్నూల్ పూర్వ అధ్య క్షుడు వహీ ద్‌ఖాన్, ఉపాధ్యక్షుడు తిరుప తయ్య, తాడూరు మండల అధ్య క్షుడు కుర్మయ్య, ప్రధాన కార్యదర్శి శేషగిరి, ఎఫ్‌డ బ్ల్యూఎఫ్ కన్వీనర్ రాములు, కోశా ధికారి కోటేశ్వర్, మండల నాయకులు వెంకట దాస్ పాల్గొన్నారు.

రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి

చార కొండ, మే 29: రైతులకు ప్రభుత్వం నాణ్యమైన విత్తనాలు అం దించాలని సీపీఐ జిల్లా సమితి సభ్యుడు సీహెచ్ శ్రీనివాసులు, మండల కార్య దర్శి ఏసారపు అశో క్‌గౌడ్ అన్నా రు. గురువారం మండల కేంద్రంలో ఏర్పా టు చేసిన సమా వేశంలో వారు మాట్లా డారు. వానకాలం సీజ న్‌లో రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు, ఎరు వులు అందించాలన్నారు. రైతు భరోసా కింద పెట్టు బడి సాయం రైతులకు వెంటనే అందించాలని డిమాండ్ చేశా రు. అర కొరగా మాఫీ చేసిన రూ. 2ల క్షల రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో చేయాలన్నారు. ధాన్యం కొను గోలు కేం ద్రాల్లో తాలు, తడిసిన ధాన్యం పేరుతో క్వింటాకు 12 కేజీలు కోత విధిం చడం తగదన్నారు. రైతులు పండించిన ప్రతి ధాన్యాన్ని ప్రభుత్వమే కొను గోలు చేసి మద్దతు ధర కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు మద్దినారాయణ రెడ్డి, మొగిళ్ల శ్రీను, బాలయ్య, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

తిమ్మాజిపేట, మే 29: వర్షాలు ప్రారం భమైన నేప థ్యంలో ధాన్యం కొను గోలు వేగవంతం చేయాలని తాసీల్దార్ రామకృ ష్ణయ్య పేర్కొన్నారు. గురువారం మండ లంలోని మరికల్ ఐకేపీ కొను గోలు కేంద్రాన్ని పరి శీలించారు. ఈ సంద ర్భంగా మహిళా సంఘం ప్రతిని ధులతో మాట్లా డారు. రైతులకు ఇబ్బందులు రాకుండా వారు కోరిన వెంటనే బస్తా లను అందు బాటులో ఉంచాలన్నారు. ధాన్యాన్ని వెంటనే కాంటాలు చేసి, లారీల్లో తరలించాలని సూచించారు.

మరికల్ తూకాలను పరిశీస్తున్న తాసీల్దార్ రామకృష్ణయ్య

లీగ్ మ్యాచ్'లలో నాగర్‌కర్నూల్ వరుస విజయాలు

నాగర్ కర్నూల్ రూరల్, మే 29: హైదరాబాద్, మహ బూ బ్‌నగర్ క్రికెట్ అసో సియేషన్ల ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిర్వ హిస్తున్న ఇంట్రా డిస్ట్రిక్ట్ 2డే లీగ్ మ్యాచ్‌లలో గురువారం నాగర్‌క ర్నూల్ జిల్లా జట్టు, నారాయణపేట జిల్లా జట్టుపై విజయం సాధించింది. నాగర్‌కర్నూల్ క్రికెట్ అకాడమీ మైదానంలో బుధ, గురు వారాల్లో జరి గిన అండర్-23 ఉమ్మడి మహబూ బ్‌నగర్ జిల్లా 2 డే" రెండు రోజుల క్రికెట్ టోర్నీలో భాగంగా నాగర్‌కర్నూల్, నారాయణపేట జిల్లాల జట్ల మధ్య లీగ్ మ్యాచ్ జరిగింది. రెండు రోజులపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో మొదటి రోజు నారాయణ పేట జిల్లా జట్టు నిర్ణీత ఓవర్లకు 34.4 ఓవర్లలో 93 పరుగులు మాత్రమే చేసి, 10 వికెట్లు కోల్పోయింది. మొదటి ఇన్నింగ్ బ్యాటిం గ్‌కు దిగిన నాగర్‌కర్నూల్ జట్టు నిర్ణీత ఓవర్లకు గాను 212 పరుగులు చేసింది. రెండో రోజు బరిలోకి దిగిన నారాయణ పేట జిల్లా జట్టు 181పరుగులు చేసి, ఆలౌట్ అయ్యింది. నారా యణపేట జట్టులో చిన్ను విజయ్ 47, ఆశీష్ 54 పరు గులు సాధించారు. నాగర్‌క ర్నూల్ జిల్లా జట్టు నుంచి అద్భుత మైన బౌలింగ్ ప్రద ర్శనతో రామ్‌చరణ్, జశ్వంత్ 3 వికెట్ల చొప్పున సాధించారు. అనంతరం బ్యాటిం గ్‌కు దిగిన నాగర్‌క ర్నూల్ జట్టు ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి 62 పరు గులు టార్గెట్‌ను ఛేదించి, నారాయణ పేట జట్టుపై విజయం సాధించింది. ఈ టోర్నీలో మహబూ బ్‌నగర్ క్రికెట్ అసో సియేషన్ పరి శీలకుడు ముక్తార్, నాగర్‌క ర్నూల్ ఇన్‌చార్జీలు సతీశ్, మోసిన్, కోచ్‌లు రమేశ్‌గౌడ్, అభిజిత్ తదితరులు పాల్గొన్నారు.

విజయం సాధించిన నాగర్‌కర్నూల్ క్రికెట్ జట్టు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

బిజినేపల్లి, మే 29: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన బుధవారం అర్ధ రాత్రి కోటాల్‌గడ్డ సమీపంలో చోటుచేసు కున్నది. నల్ల గొండ జిల్లా నకి రేకల్‌కు చెందిన భర త్‌కుమార్(31) నాగర్‌కర్నూల్ మండలం కుమ్మెర సమీపంలోని మెఘా కంపెనీలో పనిచేస్తున్నాడు. పని నిమిత్తం కుమ్మెర నుంచి బిజినేపల్లికి వస్తుం డగా మార్గమ ధ్యంలో కోటాల్‌గడ్డ సమీపంలో కారు ఢీకొట్టినట్లు స్థానికులు తెలిపారు. దీంతో తమకు సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలానికి చేరుకొని మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నాగర్‌కర్నూల్ జనరల్ దవాఖానకు తరలించినట్లు తెలిపారు. మృతుడి బావ కృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరు పుతున్నట్లు ఏఎస్సై సయ్యద్ అలీ తెలిపారు.

డ్రంకెన్‌డ్రైవ్ కేసులో జైలు శిక్ష

కల్వకుర్తి రూరల్, మే 29: డ్రంకెన్ డ్రైవ్ టెస్ట్‌లో పట్టుబడిన వ్యక్తికి కల్వకుర్తి కోర్టు న్యాయమూర్తి కావ్య రూ.100 జరిమానాతో పాటు రెండు రోజుల జైలు శిక్షను విధించినట్లు కల్వకుర్తి ఎస్సై మాధవరెడ్డి గురువారం తెలిపారు. ఇటీవల కల్వకుర్తి పట్టణంలో నిర్వహించిన వాహన తని ఖీల్లో కల్వకుర్తి మండలం ఎల్లికల్‌కు చెందిన పలాడి రామకృష్ణకు రూ.వంద జరిమానాను విధించ డంతో పాటు 48గంటలు జైలు శిక్షను విధించారు. వాహనదారులు మద్యం తాగి వాహనాలు నడ పొద్దని ఎస్సై కోరారు.

విద్యుదాఘాతంతో ఆవు మృతి

వంగూరు, మే 29: మండలంలోని రంగాపూర్‌లో రైతు శ్రీని వాసులుకు చెందిన ఆవు వ్యవసాయ పొలంలో గురువారం తెల్ల వారుజా మున పశుగ్రాసం మేసుకుంటూ వెళ్తూ పక్కనే ఉన్న ట్రాన్స్ ఫార్మర్ వద్దకు వెళ్లేసరికి ప్రమాదవశాత్తు విద్యుదా ఘాతానికి గురై అక్కడికక్కడే మృతిచెందింది. పాలు పితక డానికి వెళ్లిన రైతు మృతి చెందిన ఆవును చూసి బోరున విల పించాడు. ఆవు విలువ సుమారు రూ.1.30 లక్షలు ఉంటుందని రైతు వాపో యాడు. నిత్యం ఆవు ఇచ్చే పాలతోనే జీవనం సాగేదని బాధిత రైతు తెలి పారు. ప్రభుత్వ పరంగా ఆదు కోవాలని రైతు కోరారు.

భూనిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి

అచ్చంపేట రూరల్, మే 29 : నక్కలగండి ప్రాజెక్టు భూ నిర్వా సితుల సమస్యలను పరిష్కరించాలని రైతులు కలెక్టర్ బదావత్ సంతో ష్‌ను గురువారం కలిసి వినతిపత్రం అంద జేశారు. ఎస్ఎల్ బీసీ సొరంగానికి అనుసందానంగా మన్నెవారిపల్లి శివారులో నిర్మి స్తున్న ప్రాజెక్టులో తాము ముంపునకు గురై భూములు, ఇండ్లు సర్వసం కోల్పోయామని, ఆర్అండ్ఆండ్ ప్యాకేజీ కింద నష్ట పరి హారం చెల్లించాలని కోరారు.

గర్భిణులకు మెడికల్ కిట్లు పంపిణీ

కల్వకుర్తి, మే 29: కల్వకుర్తి మండలం మార్చా లలో గురువారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వ ర్యంలో గర్భిణులకు మెడికల్ కిట్లు పంపిణీ చేశారు. గర్భిణుల ఆరోగ్య సంర క్షణకు మెడికల్ కిట్లు పంపిణీ చేస్తున్నట్లు ఉప్పల ట్రస్ట్ సభ్యులు తెలిపారు. కార్యక్ర మంలో బీఆర్ఎస్ గ్రామా ధ్య క్షుడు పుల్లారెడ్డి, మాజీ సర్పంచ్ వెంకట్‌రెడ్డి, మాజీ రైతు సమన్వయ సమితి అధ్య క్షుడు కృష్ణారెడ్డి, శ్రీశైలం, సంతోష, మల్లేశ్, మద న్‌మోహన్‌రావు, లింగం, కిశోర్, భాస్కర్ రెడ్డి, తిరు పతయ్య, ఆంజ నేయులు, గణేశ్, కృష్ణ, ఆశవర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉప్పల ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

కల్వకుర్తి మండలం తుర్కలపల్లికి చెందిన కొంగళ్ల మల్లయ్య కుటుం బానికి గురువారం ఉప్పల చారిట బుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేశారు. మల్లయ్య అనారోగ్యంతో చని పోయిన విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయ కుడు, ఉప్పల ట్రస్ట్ అధి నేత ఉప్పల వెంకటేశ్ బాధిత కుటుం బానికి అండగా ఉండాలని ట్రస్ట్ సభ్యులకు సూచిం చారు. ఉప్పల సూచనతో బీఆర్ఎస్ నాయకులు బాధిత కుటుంబాన్ని పరా మర్శించి ఆర్థిక సాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో తెలంగాణ జాగృతి జిల్లా అధ్య క్షుడు గణేశ్, బీఆర్ఎస్ నాయకులు శేఖర్‌గౌడ్, నాగరాజు, బీరయ్య, మల్లయ్య, పరశురాములు, సైదులు, వెంకటయ్య, రాములు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చారకొండ మండలంలో..

చారకొండ, మే 29: మండలంలోని జూపల్లి, జేప ల్లిల్లో ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్, మిషన్ భగీ రథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్ సమ కూర్చిన మెడికల్ కిట్ల గర్భిణులకు గురువారం బీఆర్ఎస్ నాయకులు బిక్షపతి, తిరుపతయ్యాచారి, శ్రీరాములు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఉప్పల చారిట బుల్ ట్రస్టు పేదలకు అండగా ఉంటుందన్నారు. గర్భిణులు సద్వినియోగం చేసు కో వాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ప్రశాంత్, మల్లేశ్, సైదులు, మున్నానాయక్, మహి ళలు తదితరులు పాల్గొన్నారు.

జూపల్లిలో గర్భిణులకు కిట్లు అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

హక్కులను కాలరాస్తున్న కేంద్రం

కల్వకుర్తి రూరల్, మే 29: కార్మిక చట్టాలను రద్దు చేసి లేబర్ కోడ్‌లను అమలు చేస్తూ కార్మికుల హక్కు లను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తూ నియంతృత్వ పరి పాలన చేస్తోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కార్యవర్గ సభ్యుడు బాల్‌నర్సింహ విమర్శించారు. గురువారం కల్వకుర్తిలోని యూటీఎఫ్ కార్యాలయంలో పార్టీ నాయకుడు పరశురాములు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ.. కేంద్రం నిత్యావసరాల ధరలను పెంచి పేద మధ్య తరగతి ప్రజల నడ్డివిరస్తోందని ధ్వజ మెత్తారు. దేశ పౌరు లైన మావో యిస్టులను అంతం చేసేందుకు ఆపరేషన్ కగార్ పేరిట బూటకపు ఎన్‌కౌంటర్ చేస్తోం దని వెంటనే ఆప రేషన్ కగార్‌ను నిలిపివేసి మావో యి స్టులతో శాంతియుత చర్చలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం అర్హులందరికీ ఇంది రమ్మ ఇండ్లను మంజూరు చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు అమలు చేసేవ రకు తమ పార్టీ ఉద్యమిస్తుందన్నారు. అనంతరం కల్వకుర్తి, ఊర్కొండ మండలాల నూతన కమిటీలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వెంకటయ్య, శ్రీనివాసులు, రాజు, దాసు, పురు షోత్తం, శ్రీరా ములు, మహేశ్, లక్ష్మణ్, శివుడు, ప్రకాశ్, నర్సింహ తదితరులు ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న బాల్‌నర్సింహ

నాగ్‌అశ్విన్ ఎంపికపై హర్షం

తాడూరు, మే 29: రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన గద్దర్ అవార్డులు-2024 ఎంపికలో మండలంలోని ఐతోల్‌కు చెందిన ప్రముఖ స్త్రీ వైద్య నిపుణురాలు జయంతి, ప్రముఖ కిడ్నీ స్పెషలిస్టు జయరాంరెడ్డి కుమారుడు నాగ్‌అ శ్విన్‌ను ఎంపిక చేయ డంపై స్వగ్రామస్తులతోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో మరిన్ని మంచి సిని మాలు తీసి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందా లని ఆశా భావం వ్యక్తం చేశారు.

ఉపాధి కూలీలకు కనీస కూలి అందాలి

● *అదనపు డీఆర్డీవో రాజేశ్వరి*

తిమ్మాజిపేట, మే 29: గ్రామాల్లో ఉపాధి కూలీలకు కనీస కూలీ అందేలా చర్యలు తీసు కోవాలని అదనపు డీఆర్డీవో రాజే శ్వరి అధికారులను ఆదేశించారు. గురువారం మండలంలోని మాన్యానాయక్ తండా, మరికల్‌లో పనులను పరి శీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూలీలకు కనీసం రూ.307 అందేలా పనులు చేయాలన్నారు. ఈ వర్షాకాలంలో హరిత హారంలో భాగంగా 1.50 లక్షల మొక్కలను సిద్ధంగా ఉంచుకోవాన్నారు. ఈజీఎస్‌లో 94వేల మొక్కలను నాటాలని, హోంసీడ్‌లో భాగంగా మరో 55మొక్కలను నాటే లక్ష్యంగా నర్సరీల్లో సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. మండలంలో ప్రతి చిన్న, సన్నకారు రైతులు తమ పొలాల్లో పాంపండ్ నిర్మిం చుకు నేలా రైతులకు అవ గా హన కల్పించాలని సూచించారు. ఆమెవెంట ఏపీవో సత్యనా రాయణ, టీఏలు బాల్‌రాజ్, తాజోద్దీన్ తదితరులు ఉన్నారు.

51మందికి కంటి ఆపరేషన్లు

నాగర్ కర్నూల్ రూరల్, మే 29: పట్టణంలో గురువారం నిర్వ హించిన ప్రత్యేక కంటి వైద్య శిబిరానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 155మంది హాజరై కంటి పరీక్షలు చేయించు కున్నట్లు ఆప్తాలమిక్ అధికారి వెంకటస్వామి తెలిపారు. అందరికి సాధారణ కంటి పరీక్షలు నిర్వ హిలచగా, అందులో 51 మందికి కంటిపొరతో దృష్టి సమస్య ఉన్నట్లు గుర్తించారు. కంటిపొర ఉన్న వారిని ప్రత్యేక అంబులెన్స్‌లో ఏను గొండలోని రాంరెడ్డి దవా ఖా నకు తరలించినట్లు తెలిపారు. వారందరికీ ఉచితంగా కంటి ఆప రేషన్ నిర్వహించి, అద్దాలు, మందులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆప్తాలమిక్ అధికారి వెంకట స్వామి, సుకుమార్‌రెడ్డి, శ్రీను, ప్రకాశ్, రమేశ్ పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్‌లు పంపిణీ

కల్వకుర్తి, మే 29: పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాల యంలో గురువారం లబ్ధిదారులకు 25కేవీఏ విద్యుత్ ట్రాన్స్‌పా ర్మర్‌లను ఎమ్మెల్యే నారాయణరెడ్డి పంపిణీ చేశారు. కార్యక్ర మంలో స్థానిక నాయకులతోపాటు కల్వకుర్తి, వెల్దండ, చార కొండ రైతులు పాల్గొన్నారు.

రాంచంద్రారెడ్డికి ఘన నివాళి

అచ్చం పేట రూరల్, మే 29 : ఐనోల్ రాంచంద్రా రెడ్డి ఆశయా లను కొనసాగిస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు దేశ్యానాయక్ అన్నారు. గురువారం మండలంలోని ఐనోల్‌లో మండల కార్యదర్శి సైదులు అధ్య క్షతన రాంచంద్రా రెడ్డివర్ధంతి నిర్వ హిలచారు. రాంచంద్రా రెడ్డి చిత్రప టానికి ఆయన కుమా రుడు మహిపాల్‌రెడ్డి పూలమాలలు వేసి నివా ళులర్పించారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

వెల్దండ, మే 29: మండలంలోని పోతెపల్లికి చెందిన కోటి లింగమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న పోతెపల్లికి చెందిన బీఆర్ఎస్ మండల యువ నాయకుడు కొండ ల్‌యాదవ్ మృతురాలి కుటుం బాన్ని గురువారం పరామర్శిం చారు. రూ.3వేలు ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు మార్కం డేయ, శివ, చిన్న, జంగయ్య, సైదయ్య, రాములు, శ్రీకాంత్, కృష్ణయ్య, అంజి ఉన్నారు.

నకిలీ విత్తనాలను విక్రయించడం చట్టరీత్యానేరం

తాడూరు, మే 29 : ప్రభుత్వ అనుమతి లేని పత్తి విత్త నాలు విక్ర యిచినా, వాటిని వాడినా వారిపై చట్టపర మైన చర్యలు తీసుకుం టామని ఎస్సై గురుస్వామి హెచ్చరిం చారు. శనివారం మండలంలోని గుంత కోడూరులోని విత్తన దుకా ణాలను ఎస్సైతోపాటు ఏవో సందీప్‌కుమార్ రెడ్డి క్షేత్రస్థాయిలో పరి శీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డారు. ప్రభుత్వ అనుమతి లేని విత్తనాలు రైతులు కొను గోలు చేయడంతో పంటన ష్టాలు జరిగి తీవ్ర ఇబ్బం దులు నెలకొనే పరిస్థితులు ఉంటాయని, అందుకు రైతులు అనుమతి లేని విత్తనాల జోలికి వెళ్ల కూడదన్నారు. ప్రతిరైతు కొను గోలు చేసే పత్తి విత్తనాలకు తప్పనిసరిగా రశీదు పొందాలని సూచించారు. రైతులందరూ కొను గోలు చేసే విత్తనాలకు సంబంధించి ప్రభుత్వం సర్టిఫైడ్ చేసిన వాటినే కొను గోలు చేయాలని సూచించారు.

కల్వకుర్తి మండలంలో..

కల్వకుర్తి రూరల్, మే 29: గ్రామీణ రైతులకు నకిలీ విత్త నాలు విక్రయించి వారిని మోసం చేస్తే కఠిన చర్యలు తీసు కుం టామని కల్వకుర్తి ఎస్సై మాధవ రెడ్డి అన్నారు. గురు వారం పట్టణంలో రాష్ట్ర ప్రభుత్వం, జిల్లాధికారుల ఆదేశాల మేరకు ఫర్టిలైజర్ దుకాణాలను ఏవో సురేశ్‌తో కలిసి ఎస్సై మాధవరెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకా ణాల్లో అందుబాటులో ఉన్న విత్తనాలు, ఎరువులు, స్టాక్ రికార్డులు పరి శీలించారు. రైతులకు నాణ్యమైన మేలు రకం విత్తనాలను ఎమ్మార్పీ ధరలకు విక్రయించాలని సూచించారు. దుకాణాల బయట స్టాక్ బోర్డులను తప్పనిసరిగా ప్రదర్శించాలని కోరారు. లైసెన్స్ లేకుండా గ్రామాల్లో విత్తనాలను విక్రయిస్తే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. రైతులు కొను గోలు చేసే ప్రతివా టికి తప్పనిసరిగా రశీదులు పొందాలన్నారు. నకిలీ విత్తనాలపై పోలీస్‌శాఖ ప్రత్యేకంగా తనిఖీ చేస్తోందని.. గ్రామాల్లో వ్యాపారులు ఎవరైనా నకిలీ విత్తనాలు నిల్వ చేసినా.. విక్రయిస్తున్నా స్థానిక పోలీస్ స్టేషన్, 100కు డయల్ చేసి సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు.

విత్తనాలపై అప్రమత్తంగా ఉండాలి

పెంట్లవెల్లి, మే 29 : నకిలీ విత్తనాలపై రైతులు అప్రమ త్తంగా ఉండాలని ఏవో వికాస్ సూచించారు. గురువారం మండలంలోని ఫర్టి లైజర్, సీడ్స్ దుకాణాల్లో ఎస్సై రామన్‌గౌ డ్‌తో కలిసి తని ఖీలు చేప ట్టారు. దుకా ణాల లైసెన్స్, విత్తనాల స్టాక్‌ను పరి శీలించారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు.

గుంతకోడూరులో విత్తనాలను పరిశీలిస్తున్న అధికారులు

జటప్రోల్‌లో తనిఖీలు చేస్తున్న అధికారులు


కల్వకుర్తిలో విత్తనాలను పరిశీలిస్తున్న ఎస్సై, ఏవో

అచ్చంపేట మండలంలో..

అచ్చం పేట టౌన్, మే 29 : నకిలీ విత్తనాలు అమ్మితే క్రిమి నల్ కేసులు నమోదు చేస్తామని సీఐ రవీందర్, మండల వ్యవసాయశాఖ అధికారి కృష్ణయ్య అన్నారు. గురువారం పోలీసు, వ్యవసాయశా ఖ అధికారులు పట్టణంలోని పలు ఫర్టి లైజర్ దుకాణాల్లో తనిఖీలు నిర్వ హిలచారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు నాణ్యా మైన విత్తనా లను అందించాలని, రికార్డులు, స్టాక్ నిల్వలను సరిగ్గా ఉంచా లన్నారు.